తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP



# సకాలంలో డ్యూటీకి రానివారే అధికులు

## రెవెన్యూ శాఖలో మంత్రి ఆకస్మిక తనిఖీ

హైదరాబాద్,ఫిబ్రవరి22:
రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర సచివాలయంలో గురువారం రెవెన్యూ విభాగంలో ఆకస్మిక తనిఖీలు చేశారు. రెవెన్యూశాఖ విభాగంలో ఉదయం 11.40 వరకు పూర్తిస్థాయిలో ఉద్యోగులు తమ తమ విధులకు హాజరు కాకపోవడంతో మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు.. కొంతమంది ఉద్యోగులు ముందస్తు సమాచారం లేకుండా ఆఫీసుకు రాకపోవడం, మరి కొంతమంది సమయానికి రాకపోవడం బాధ్యతరాహిత్యం అన్నారు.
హాజరు పట్టికలు పరిశీలించారు... రెవెన్యూ విభాగంలోని ఐదు సెక్షన్లో ఏ సెక్షన్ లో కూడా పూర్తిస్థాయిలో ఉద్యోగులు సమయానికి హాజరు కాకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు జవాబు దారిగా ఉండాల్సిన అధికారులు విధుల్లో అలక్ష్యం వహిస్తే తగు చర్యలు ఉంటాయని మంత్రి ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజా పాలనలో రెవెన్యూశాఖ కీలకపాత్ర వహిస్తుండగా ఇతర విభాగాలకు ఆదర్శంగా ఉండాల్సిన సచివాలయ అధికారులు, సిబ్బంది తమ విధుల్లో నిర్లక్ష్యంగా ఉండడం పట్ల మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు.. అధికారులు సిబ్బంది సమయపాలన పాటించి నిజాయితీ నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రిగారు వ్యాఖ్యానించారు.



### 2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా

# భారత్

### 2030 నాటికి పది ట్రిలియన్ డాలర్లకు భారత్ మార్కెట్ క్యాపిటలైజేషన్

### భారత ఆర్థిక వ్యవస్థ, మార్కెట్లపై జెఫరీస్ అంచనా




న్యూఢిల్లీ,ఫిబ్రవరి22:
స్థిరమైన ఆర్థిక వృద్ధి ప్రక్రియలో, 2030 నాటికి భారత స్టాక్ మార్కెట్ 10 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని జెఫరీస్ అంచనా వేసింది. అమెరికా (44.7 ట్రిలియన్ డాలర్లు), చైనా (9.8 ట్రిలియన్ డాలర్లు), జపాన్ (6 ట్రిలియన్ డాలర్లు), హాంకాంగ్ (4.8 ట్రిలియన్ డాలర్లు) తర్వాత భారత్ మార్కెట్ క్యాపిటలైజేషన్ 4.3 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. గత 5-20 సంవత్సరాల కాలంలో భారత ఈక్విటీ మార్కెట్లు డాలర్ పరంగా స్థిరమైన 10% వార్షిక రాబడులను ఆర్జించగలిగాయి. అభివృద్ధి చెందుతున్న మార్కెట్ స్పేస్ లో తన ప్రపంచ సహచర దేశాల కంటే మిగతా 2లో..

భారత ఆర్థిక వ్యవస్థ, దాని ఈక్విటీ మార్కెట్లపై అంతర్జాతీయ పెట్టుబడి సలహా సంస్థ జెఫరీస్ ఆశాజనక దృక్పథాన్ని ఆవిష్కరించింది. గత పదేళ్లలో భారతదేశం మౌలిక నిర్మాణాత్మక సంస్కరణలను చూసిందని, ఇది దేశం తన పూర్తి సామర్థ్యాన్ని గ్రహించడానికి ఫ్రేమ్వర్క్ను సృష్టించిందని న్యూయార్క్ ప్రధాన కేంద్రంగా ఉన్న జెఫరీస్ సంస్థ తన తాజా నోట్ లో పేర్కొంది. వచ్చే నాలుగేళ్లలో భారత జీడీపీ 5 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని, 2027 నాటికి జపాన్, జర్మనీలను వెనక్కినెట్టి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని పేర్కొంది.

### పొత్తు ఉన్నా లేకున్నా రెండు స్థానాల్లో

# పోటీ చేస్తాం

### సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

హైదరాబాద్,ఫిబ్రవరి22: పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్తో పొత్తు విషయంపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కీలక వ్యాఖ్యలు చేశారు. లోక్ సభ ఎన్నికల్లో సీపీఎం రెండు స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. పొత్తు ఉన్నా లేకున్నా రెండు ఎంపీ సీట్లలో పోటీ చేస్తామని తమ్మినేని తెలిపారు. లోక్ సభలో కాంగ్రెస్ తో పొత్తు ఉంటుందా లేదా అనేది కాంగ్రెస్ తేల్చాలి అని అన్నారు. కాంగ్రెస్తో పొత్తు ఉండాలని ప్రతిపాదనలు ఉన్నాయని పేర్కొన్నారు. కమ్యునిస్టులతో కలిసి పనిచేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం సుముఖంగా ఉందని ఆయన చెప్పారు.మరోవైపు.. కాంగ్రెస్ పట్ల బీఆర్ఎస్ శత్రుపూరిత వైఖరి అవలంభిస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ అవినీతి సొమ్మును కక్కించేందుకు ప్రభుత్వానికి సహకరిస్తామని తమ్మినేని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం ఒంటరిగా పోటీ చేసినప్పటికీ.. ఒక్క స్థానంలోనూ గెలవలేకపోయింది. కాంగ్రెస్తో పొత్తు పెట్టుకున్న సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు మాత్రం ఎమ్మెల్యేగా గెలుపొందారు. మరోవైపు.. కేంద్రంలో వామపక్షాలు కాంగ్రెస్కు మద్దతు ఇస్తున్న సంగతి తెలిసిందే.



# ఎన్నికలకు ముందే ఉద్యోగ నోటిఫికేషన్లు

### కసరత్తు చేస్తున్న రేవంత్ ప్రభుత్వం

### జైలు వార్డర్లకు మొదలైన శిక్షణ



హైదరాబాద్,ఫిబ్రవరి22: లోక్సభ ఎన్నికల కంటే ముందే తెలంగాణలో కొలువుల జాతర ప్రారంభం కానుంది. లోక్సభ ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే అన్ని నోటిఫికేషన్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీకి సిఎం రేవంత్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. కొత్త నోటిఫికేషన్లకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. ఇప్పటికే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. పెద్ద ఎత్తున ఖాళీలను భర్తీ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం యత్నిస్తోంది. వారం రోజుల్లో 11 వేల పోస్టులతో మెగా డీఎస్సీ (ఆ÷ూఅ) నోటిఫికేషన్ను విడుదల చేయనుంది. మరోవైపు సింగరేణి లోని ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనుంది. మిగతా 2లో..

# హామీలు అమలు చేయలేక చతికిల

## కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ బిజెపి ఎమ్మెల్యే

నల్గొండ,ఫిబ్రవరి22:అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ నోటికొచ్చిన హామీలు ఇచ్చిందని కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. ఇప్పుడు ఆ హామీలు నెరవేర్చలేక చతికిల పడిందన్నారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం నానా యాతన పడుతోందన్నారు. వీటికి నిధులు ఎలా సమకూరుస్తారో..ఎప్పటినుంచి అమలు చేస్తారో ప్రజలకు చెప్పాలన్నారు. నకిరేకల్‌లో జరిగిన విజయ సంకల్ప యాత్రలో భాగంగా కాటేపల్లి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పగిలిన డ్యాములు కట్టి, ఉద్యోగాలు ఇవ్వక నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. బీఆర్ఎస్ రద్దయిన నోటు లాంటిదని.. కాంగ్రెస్ చిల్లుపడ్డ నోటు లాంటిదన్నారు. తెలంగాణలో బీజేపీ 11 ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంటుందన్నారు. 2028లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కాటేపల్లి జోస్యం చెప్పారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 11 ఎంపీ స్థానాలు గెలుచుకుంటామని అన్నారు. రాజకీయ నాయకుల మాటలు చూసి రొచ్చు డైలాగులు అని ప్రజలు అనుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఒకరిపై ఒకరు జోకులు వేసుకుంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పగిలిన డ్యాములు కట్టి, ఉద్యోగాలు ఇవ్వక నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా ఏమీ లేదని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను అమలు చేయలేకనే రాష్ట్రం అప్పులపాలు అయిందని చెబుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ రద్దయిన నోటు లాంటిదన్నారు. మోడీ ప్రవేశపెట్టిన వికసిత భారత ద్వారా ఇతర దేశాల నుండి మన దేశానికి స్వదేశీయులు వస్తున్నారు

## సన్ ఫ్లవర్ రైతులకు మంత్రి సూచన

నేటినుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

హైదరాబాద్,ఫిబ్రవరి22: తెలంగాణలో సన్ ఫ్లవర్ రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక సూచన చేశారు. రైతులు ఎవరూ తొందర పడొద్దని క్వింటా రూ.6,760 కంటే తక్కువ ధరకు విక్రయించొద్దని సూచించారు. అలాగే, శుక్రవారం నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని.. పంటకు కనీస మద్దతు ధర కల్పించాలని మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అటు, ఈ అంశంపై మంత్రి తుమ్మలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మంత్రికి ట్విట్టర్ వేదికగా వేదికగా విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో సన్ ఫ్లవర్ రైతులు మద్దతు ధర లేక నష్టపోతున్నారని అన్నారు. 'ఈ ఏడాది మద్దతు ధర రూ.6,760 ఉండగా మార్కెట్ లో మాత్రం రూ.4 వేల నుంచి రూ.5 వేలకే రైతులు అమ్ముకుంటున్నారు. ప్రతి క్వింటాలుకు దాదాపు రూ.2 వేలు నష్టపోతున్నారు. గతంలో మా ప్రభుత్వం మార్కెట్ యార్డుల్లో మద్దతు ధరకు రైతుల నుంచి సన్ ఫ్లవర్ కొని రైతులను ఆదుకున్నాం. మీరు వెంటనే అధికారులను ఆదేశించి రాష్ట్ర వ్యాప్తంగా సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మద్దతు ధరకు సన్ ఫ్లవర్ కొని రైతుల ప్రయోజనాలు కాపాడాలని కోరుతున్నానని అన్నారు.

## కమలానికి కమల్‌నాథ్ అవసరం లేదు

### మధ్యప్రదేశ్ బిజెపినేత కైలాశ్ విజయ్

భోపాల్,ఫిబ్రవరి22: మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ భాజపాలో చేరతారని జోరుగా ప్రచారం జరిగిన నేపథ్యంలో ఆయన కాంగ్రెస్‌లోనే కొనసాగనున్నట్లు పార్టీ ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలోనే రాష్ట్ర భాజపా నేత కైలాష్ విజయ్ వర్గీయ స్పందిస్తూ ఆయన అవసరం కాషాయ పార్టీకి లేదన్నారు. ఈ మేరకు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విమర్శలు గుప్పించారు. భాజపాకు కమల్‌నాథ్ అవసరం లేదని నేను ఎప్పుడో చెప్పా. అందుకే ఆయన కోసం పార్టీ తలుపు మూసే ఉంటాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సీనియర్ నేత కమల్‌నాథ్.. ఆయన కుమారుడు, ఎంపీ నకుల్‌నాథ్ త్వరలో భాజపాలో చేరనున్నారనే ప్రచారం సాగింది. నకుల్ తన అన్ని సోషల్ మీడియా ఖాతాల బయోల్లో 'కాంగ్రెస్' అనే పదాన్ని తొలగించడం ఈ ఊహాగానాలకు మరింత ఊతమిచ్చింది. కాంగ్రెస్ నేతలకు తమ పార్టీ తలుపులు తెరిచే ఉన్నాయంటూ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు వీడీ శర్మ వ్యాఖ్యలు చేసిన మరుసటిరోజే ఈ పరిణామాలు చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల మధ్యప్రదేశ్‌లో జరిగిన ఓ సమావేశంలో ఈ వార్తలపై కాంగ్రెస్ స్పష్టతనిచ్చింది. కమల్‌నాథ్ హస్తం పార్టీలోనే కొనసాగుతారని రాష్ట్ర వ్యవహారాల బాధ్యుడు భన్వర్ జితేంద్రసింగ్ పేర్కొన్నారు. ఇదంతా భాజపా చేస్తోన్న కుట్రని ఆయన ఆరోపించారు. తాజాగా కమల్‌నాథ్‌పై విజయ్ వర్గీయ ఈ వ్యాఖ్యలు చేశారు.

## మేడారంలో గుండెపోటుతో భక్తుడు మృతి

ములుగు,ఫిబ్రవరి22:మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చిన ఓ భక్తుడు గుండెపోటుతో మృతిచెందాడు. ఈ సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొడవటూరు గ్రామానికి చెందిన చింతల కొమురయ్య(68) తన కుటుంబు సభ్యులతో కలిసి మేడారం వచ్చాడు. వీరంతా జంపన్న వాగు అవతలి వైపున విడిది చేశారు. కాగా, గురువారం ఉదయం ఆకస్మికంగా గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు వెంటనే వైద్యశాలకు తరలించారు. అయితే కొమురయ్య మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. జాతరలో సంతోషంగా గడుదామని వచ్చిన ఆ కుటుంబం ఇలా అనుకోని దుర్ఘటనతో విషాదంలో మునిగిపోయారు.

## పాతబస్తీలో పర్యటించిన కమిషనర్

హైదరాబాద్,ఫిబ్రవరి22:జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ గురువారం ఉదయం పాతబస్తీలో పర్యటించారు. యాకుత్పురా, చార్మినార్‌లోని పలు అభివృద్ధి పనులను కమిషనర్ పరిశీలించారు. ఎంపీ అసదుద్దిన్ ఓవైసీ,ఎంఐఎం ఎమ్మెల్యేలతో కలిసి అభివృద్ధి పనులను రోనాల్డ్ రోస్ పరిశీలించారు. మొఘల్‌పుర స్పోర్ట్స్ కాంప్లెక్స్, చార్మినార్, సర్దార్ మహల్, మల్టీ లెవెల్ పార్కింగ్, ముర్గి చౌక్, మీర్ ఆలమ్ మండిలను పరిశీలించారు. అలాగే ఎంపీ అసదోద్దిన్ తో కలిపి రంగాపూర్ నాలాను జీహెచ్ఎంసీ రోనాల్ట్ రోస పర్యవేక్షించారు.

## కేసీఆర్ దోపిడీపై కేంద్రం నజర్

**తప్పించుకోవడానికి నానా తంటాలు**
**బీజేపీ సీనియర్ నేత రవీంద్రనాయక్ వెల్లడి**

హైదరాబాద్,ఫిబ్రవరి22:తెలంగాణను బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ దోచుకుని వాటి నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని మాజీ ఎంపీ, బీజేపీ సీనియర్ నేత రవీంద్రనాయక్ ఆరోపించారు.



గురువారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ చేసిన తప్పులపై సీబీఐ, ఈడీ చేత విచారణ జరపాలని కోరుతూ రాష్ట్రపతి, కేంద్ర హోంమంత్రి , ఈడీ, సీబీఐ డైరెక్టర్లకు లేఖ రాశానని చెప్పారు. తెలంగాణలో పుష్కరాల పేరిట రూ.1200 కోట్లను కేసీఆర్ దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఎస్టీ, ఎస్సీ నిధులను కేసీఆర్ దారిమళ్లించి దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన నిధులను కూడా కేసీఆర్ దుర్వినియోగం చేశారని... వీటిపై విచారణ జరిపి ఆ నిధులను ప్రజలకు చేరేలా చూడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. తెలంగాణలో ప్రభుత్వ భూములను కేసీఆర్ కొట్టేశారని... భవిష్యత్ అవసరాలకు ప్రజలకు భూమిని లేకుండా చేశారని విరుచుకుపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కేసీఆర్ అవినీతిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ అవినీతిపై ఉచ్చు బిగుస్తుందని... ప్రధాని మోదీ కూడా ఈ విషయాన్ని స్పష్టం చేశారని అన్నారు. గిరిజనుల నిధులను ఉపయోగించి కట్టిన ట్రైబల్ యూనివర్సిటీలో 50 శాతం గిరిజన పిల్లలకు అవకాశం ఇవ్వాలని కోరారు. 12 శాతం గిరిజన జనాభా ఉంటే రిజర్వేషన్లు 7.5 శాతం మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. గిరిజన కమిషన్‌లో ప్రస్తుతం ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ కమిషన్లను వేరుచేసి ఎస్టీలకు ప్రత్యేక సలహా మండలి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంపై తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్‌ను కూడా కలవబోతున్నామని రవీంద్రనాయక్ తెలిపారు.

# ఎన్నికలకు ముందే ఉద్యోగ నోటిఫికేషన్లు

మొదటిపేజీ తరువాయి..

474 పోస్టుల భర్తీకి సింగరేణి అధికారులు కసరత్తు మమ్మరం చేశారు. నిన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సింగరేణి అధికారులు సమావేశం అయ్యారు. ఇప్పటికే 563 పోస్టులకు గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇకపోతే జైళ్ల శాఖలో కొత్తగా 136 మంది వార్డర్లు ఎంపికయ్యారు. గురువారం నుంచి చంచల్‌గూడ జైల్లో నూతన వార్డర్లకి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు నిర్వహించిన పరీక్షల్లో 136 మంది వార్డర్లుగా ఎంపికయ్యారు. జైళ్ళ శాఖ ప్రధాన కార్యాలయానికి 85 మంది రిపోర్టు చేయగా.. వీరిలో ఏడుగురు మహిళా వార్డర్లు ఉన్నారు. వార్డర్లుగా ఎంపికైన వారికి ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలను అందించిన విషయం తెలిసిందే. చంచల్‌గూడ జైలు ఆవరణలో వార్డర్లకి జైళ్ళ శాఖ డీజీ సౌమ్యామిశ్రా శిక్షణా కార్యక్రమాన్ని మొదలుపెట్టారు.నూతన వార్డర్లందరికీ జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా శుభాభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం అనేది చిన్న విషయం కాదని తెలిపారు. సమాజంలో మీ సర్వీస్ ఇవ్వడానికి ముందుకు రావడం గర్వకారణమన్నారు. దేశంలో తెలంగాణ జైళ్ళ శాఖకు ఎంతో పేరు ఉందన్నారు. ఆ పేరును మరింత పెంపొందించడానికి అందరూ కూడా భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నట్లు తెలిపారు. శిక్షణలో అందరిని వజ్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. జైళ్ళకు వచ్చే ఖైదీలను కేవలం నేరస్తులుగానే కాకుండా మంచి పౌరులుగా తీర్చిదిద్ది సమాజంలోకి పంపిస్తామన్నారు. ఖైదీలతో ఎక్కువగా గడిపేది వార్డర్లు మాత్రమే అని.. అందుకే వాళ్ళని మెంటల్గా, ఫిజికల్గా ఫిట్గా ఉండేందుకు శిక్షణ ఇస్తామని చెప్పారు. ఇప్పటికే రెండు బ్యాచ్‌ల వార్డర్ల శిక్షణ చేసి పంపించామన్నారు. ఇప్పుడు మూడో బ్యాచ్ శిక్షణకు వచ్చిందన్నారు. ఈ శిక్షణ వార్డర్లకు అందరికీ పూర్తిస్థాయిలో ఉపకరిస్తుందని భావిస్తున్నామని జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా వెల్లడించారు.

## 2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా

# భారత్

మొదటిపేజీ తరువాయి..

చాలా మెరుగ్గా ఉంది. పునరుద్ధరించబడిన మూలధన వ్యయ చక్రం, బలమైన ఆదాయ ప్రొఫైల్ తో , భారత మార్కెట్లు రాబోయే 5-7 సంవత్సరాలలో ఆకర్షణీయ-ంమైన వృద్ధిని కొనసాగిస్తాయని సంస్థ పేర్కొంది.
ఈక్విటీల్లో గృహ పొదుపులో కేవలం 4.7 శాతం గృహ పొదుపు తో భారత మార్కెట్లు ఇప్పటికీ చొచ్చుకుపోతున్నాయని జెఫరీస్ పేర్కొంది. కాగా, భారతదేశంలో డిజిటల్ పురోగతి సాంప్రదాయ,రిటైల్ పెట్టుబడిదారుల మధ్య రేఖలను మసక బార్చింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని తమ చేతివేళ్లలో పెట్టుకుని రిటైల్ ఇన్వెస్టర్లు ఇప్పుడు స్టాక్ మార్కెట్లో అపూర్వమైన ప్రాప్యతను అనుభవిస్తున్నారు, తద్వారా పెట్టుబడిదారుల ప్రొఫైల్ ను ప్రజాస్వామ్యీకరించారు. అంతేకాకుండా, రిటైల్ ఇన్వెస్టర్లలో పెట్టుబడుల పట్ల క్రమశిక్షణతో కూడిన విధానాన్ని ప్రతిబింబించేలా సిస్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్స్ (సిప్) విపరీతమైన ప్రజాదరణ పొందాయి. 'రెగ్యులేటర్లు, ఆర్థిక మంత్రిత్వ శాఖ మ్యూచువల్ ఫండ్స్ ద్వారా పెట్టుబడులపై పెరుగుతున్న అవగాహనతో, భారత ఈక్విటీ మార్కెట్లలోకి మరింత పొదుపు చేరుతుందని ప్రవహిస్తుందని మేము ఆశిస్తున్నాము' అని నివేదిక పేర్కొంది.

**భారత్ లో లిస్టింగ్ కావడానికి బహుళజాతి కంపెనీలకు అనువైన సమయం**

బలమైన వృద్ధి గమనం, భారత మార్కెట్ల పెరుగుదల , అధిక రాబడులను ఆర్జించే ట్రాక్ రికార్డ్ విదేశీ పెట్టుబడులను భారీగా ఆకర్షించాలని జెఫరీస్ పేర్కొంది. దక్షిణ కొరియా బహుళజాతి హ్యుందాయ్ ఇండియా తన భారతీయ అనుబంధ సంస్థను జాబితా చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని ఉదాహరణగా చూపుతూ, దేశంలో బలమైన పట్టున్న అనేక బహుళజాతి కంపెనీలు లిస్టెడ్ సంస్థలుగా మారడానికి ఇదే సరైన సమయమని నివేదిక పేర్కొంది. అమెజాన్, శామ్సంగ్, ఆపిల్, టయోటా వంటి పెద్ద గ్లోబల్ కంపెనీలు ఈ దిశగా ఆలోచిస్తే - ఇది భారత ఈక్విటీ క్యాపిటల్ మార్కెట్లకు గేమ్ ఛేంజర్ కావచ్చు అని అభిప్రాయ పడింది.

**సుస్థిరమైన సంస్కరణలతో బలమైన భవిష్యత్తుకు పునాది**

అధిక వృద్ధికి అనువైన వాతావరణాన్ని సృష్టించడానికి ప్రభుత్వం చేపట్టిన నిరంతర సంస్కరణలను నివేదిక ప్రశంసించింది. "దేశంలో సులభ వ్యాపారాన్ని (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) ప్రోత్సహించే లక్ష్యంతో 2014 నుంచి మోదీ ప్రభుత్వం అనేక సంస్కరణలను విజయవంతంగా అమలు చేస్తోంది. 2017 నాటి చారిత్రాత్మక జిఎస్ టి సంస్కరణ అనేక పన్నుల నిర్మాణాలను ఒక ఉమ్మడి జాతీయ వ్యవస్థగా కుదించింది, ఇది భారతీయ రాష్ట్రాల అంతటా 'యూరోజోన్' శైలి వస్తువులు, సేవల ప్రవాహాన్ని సృష్టించింది. బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి మొండిబకాయిల ప్రక్షాళనను వేగవంతం చేయడంలో 2016 నాటి దివాలా చట్టం కీలకంగా మారింది. 2017 రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ యాక్ట్ (రెరా) విస్తారమైన, అసంఘటిత ఆస్తి రంగాన్ని ప్రక్షాళన చేయడానికి సహాయపడింది" అని నివేదిక పేర్కొంది.
"పెరుగుతున్న "గత సెప్టెంబర్ లో ఢిల్లీలో జరిగిన జి 20 శిఖరాగ్ర సమావేశం విస్తృత అంగీకార విజయంలో ప్రతిబింబించినట్టుగా భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతల ప్రపంచంలో, భారతదేశం చాకచక్యంగా జి 7 తో మంచి సంబంధాలను కొనసాగించగలిగింది, అదే సమయంలో బ్రిక్స్ సభ్య దేశంగా పూర్తిగా సంతకం చేసింది" అని నివేదిక ముగింపులో జెఫరీస్ పేర్కొంది.

## మరోమారు మోడీదే అధికారం: ఈటెల

ఆదిలాబాద్,ఫిబ్రవరి22: మూడోసారి కూడా నరేంద్రమోదీ ప్రధాని కావడం ఖాయమని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం బీజేపీ విజయ సంకల్ప యాత్రలో ఈటల రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ... మోదీ పాలనలోనే దేశం సుభిక్షంగా, సురక్షితంగా ఉందని చెప్పారు. ప్రపంచ దేశాలన్నీ ఇండియా వైపు చూస్తున్నాయన్నారు. ఒకప్పుడు ఇండియాను అవమానించిన అగ్ర రాజ్యాలు ఇప్పుడు మన మెప్పు కోసం ప్రయత్నాలు చేస్తున్నాయని తెలిపారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితిని మోదీ సమర్థ వంతంగా ఎదుర్కొన్నారని.. అగ్ర రాజ్యాలన్నీ ఈ విషయంలో చేతులెత్తేసిన సమయంలో ప్రపంచానికి మోదీ అండగా నిలిచారని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## ఉర్సు ఉత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్



**బషీరాబాద్ ఫిబ్రవరి 22 ( ప్రజా జ్యోతి)** బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రముఖ దర్గా ఉర్సె షరీఫ్ హజరత్ షహింషా ఖాద్రి దర్గా ఉత్సవ వేడుకల్లో గురువారం రోజు ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, శ్రావణ్ కుమార్, బన్సీ, మల్లప్ప సౌకరి , ఆర్ఎంపీ డాక్టర్ నర్సింలు, నరేష్ , హనుమంతు ,ముస్లిం యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు

**ధారూర్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని రాజాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తలారి భీమయ్య కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండల మాజీ అధ్యక్షులు కే,వేణుగోపాల్ రెడ్డి,ఆయన వెంబడి పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా
### నియమితులైన రమేష్ మహారాజ్‌ను సన్మానించిన కో-ఆప్షన్ జిల్లా సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా



**యాలాల్ ( ఫిబ్రవరి22) ప్రజా జ్యోతి** గురువారం యాలాల మండలం తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా నియమితులైన యం,రమేష్ మహారాజ్ ను గురువారం తాండూరు పట్టణంలో సిండికేట్ లో యాలాల కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా కో ఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోలు నాగయ్య గోనెగారి శ్రీనివాస్ (చిన్నా) సహాయ కార్యదర్శి హైమద్ యూత్ గ్రామ అధ్యక్షులు మారుతి మాల,యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అశోక్ నాయి,ఉపాధ్యక్షులు శేఖర్ నాయకులు అజీజ్ ,దూస వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత
## పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు




**కొడంగల్ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి న్యూస్:** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల జడ్పిహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకల్ని జరుపుకున్నారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులై విద్యా బోధన చేపట్టారని, ఉపాధ్యాయులైన విద్యార్థులకు తీపి గుర్తుగా మిగులుతుందని హెడ్మాస్టర్ మురళీధర్ తెలుపుతూ జిల్లా కలెక్టర్గ వై, నికిత , డీఈవో , షణ్ముఖ ప్రియా , ఎంఈఓ , సాయి నిహాల్ , హెడ్మాస్టర్ విజయ్ కుమార్, వైస్ హెచ్ఎం నిఖిల , గణిత బోధిని అంబిక , ఫిజిక్స్ నవీన్, సైన్స్ సంతోష్ , సోషల్ బి,సునీల్ లుగ విద్యార్థులకు బోధించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్న విద్యార్థులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
### – కీసర మండల వైద్యాధికారి డాక్టర్ సరిత



**కీసర. ఫిబ్రవరి.22.(ప్రజా జ్యోతి)** కీసర మండల కేంద్రంలో మండల్ టాస్క్ ఫోర్ట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పల్స్ పోలియో కార్యక్రమం గురించి చర్చించి పల్స్ పోలియో ప్రోగ్రాం మార్చి నెల మూడో తారీకు నిర్వహించే ఈ కార్యక్రమంలో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల వయసు లోపల ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని. కావున కీసర మండలంలోని అన్ని గ్రామాలలోనూ ఈ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని కీసర మండల వైద్య అధికారి డాక్టర్ సరిత కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , జడ్పిటిసి బెస్త వెంకటేష్ గౌడ్, ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు, లైన్ డిపార్ట్మెంట్ సిబ్బంది వైద్య సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం
## ఆంజనేయ స్వామి ప్రతిష్ట హెూమంలో పాల్గొన్న సిఎల్ శ్రీనివాస్ యాదవ్



**(ప్రజా జ్యోతి ఫిబ్రవరి22/ తలకొండపల్లి)** కల్వకుర్తి నియోజవర్గం తలకొండపల్లి మండలం పాతకోట తండా గ్రామపంచాయతీ లో శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట,గజస్తంభ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది ఈ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి తన వంతుగా లిఆలయ అభివృద్ధి కి 17,000 పదిహేడు వేల రూపాయలు నగదును అందజేసిన కల్వకుర్తి నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ అనంతరం గ్రామస్తులు శ్రీనివాస్ యాదవ్ ని శాలువాతో సన్మానించడం జరిగింది. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఆంజనేయస్వామి ఉండడం వల్ల ఆ గ్రామానికి ఇలాంటి దుష్టశక్తులు రాకుండా గ్రామాన్ని కాపాడుతున్న శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. స్వామివారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అలివేలు జీర్య నాయక్, తౌర్య నాయక్,శ్రీను నాయక్,గోపి నాయక్,రమేష్ నాయక్, గోపాల్ నాయక్,మల్లేష్ నాయక్ గ్రామ నాయకులు యువకులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వేదాద్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం అందజేత



**(ప్రజా జ్యోతి ఫిబ్రవరి22/ తలకొండపల్లి)** తలకొండపల్లి మండల పరిధి వెల్జాల్ గ్రామంలో వేదాద్రి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములును కలిసి ఆహ్వాన పత్రిక ను అందించిన ఆలయ ధర్మకర్త శ్రీనివాస్ మూర్తి తలకొండపల్లి మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ తో కలిసి ఆహ్వానించడం జరిగింది కలిసిన వారిలో ఎంఈఓ సర్దార్ నాయక్ వెల్జల్,గ్రామ నాయకులు ప్రొద్దుటూరు అశోక్ బాబు,చర్ల వెంకటరెడ్డి ,బోయ నర్సింహ కలవడం జరిగింది వారితో పాటు తదితరులు.పాల్గొన్నారు.

### ది రేజ్ రూమ్ షార్క్ ట్యాంక్ ఇండియా
## 3లో చికిత్సాపరమైన ఒత్తిడి నుండి ఉపశమనం
### – సోనీ లీవ్ షార్క్ ట్యాంక్ ఇండియా 3 ప్రోగ్రాంలో ది రేజ్ రూమ్ ఎక్స్పీరియన్స్ త్వరలో ప్రసారం



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):** సురక్షితమైన,సంతోషకరమైన వాతావరణంలో తమకు కలుగుతున్న అనవసర కోపాల్ని మరియు ఒత్తిడిని తొలగించుకోవాలని చూసేవారికి ది రేజ్ రూమ్ వ్యవస్థాపకుడు సూరజ్ పుసర్ల ఆ కలను అక్షరాలా నిజం చేశారు. హైదరాబాద్‌కు చెందిన సూరజ్, వ్యక్తులు తమ ఒత్తిడిని వదులుకోవడానికి,నియంత్రిత విధ్వంసం ద్వారా చికిత్సా విడుదలను కనుగొనే అసాధారణ స్థలాన్ని సృష్టించారు.ఒక ప్రత్యేకమైన పిచ్‌లో, షార్క్ ట్యాంక్ ఇండియా 3లోని షార్క్స్‌కు తన బ్రాండ్‌లోని 30% ఈక్విటీకి బదులుగా రూ. 20 లక్షల డీల్‌ను పొందేందుకు అతను ఇలాంటి అనుభవాన్ని రూపొందించాడు.షార్క్ ట్యాంక్ ది రేజ్ రూమ్‌లో కనిపించడం గురించి సూరజ్ పుసర్ల, వ్యవస్థాపకుడు,మాట్లాడుతూ "షార్క్ ట్యాంక్‌పై పెట్టుబడిని పొందనప్పటికీ, అనుభవం ఆనందదాయకంగా ఉంది.మా రేజ్ రూమ్ కాన్సెప్ట్‌ను ప్రదర్శించడం మా అభిరుచి, సృజనాత్మకతను ప్రదర్శించడానికి ఇది ఒక థ్రిల్లింగ్ అవకాశం.సొరచేపలకు పిచ్ చేసే ఆడ్రినలిన్ హడావిడి,వాటి అంతర్దృష్టితో కూడిన అభిప్రాయం అమూల్యమైనది. మేము ఒప్పందాన్ని కుదుర్చుకోనప్పటికీ, బహిర్గతం మరియు నేర్చుకున్న పాఠాలు మమ్మల్ని ముందుకు నడిపిస్తాయి.గదిలోని శక్తి, నరాలు,ఆ క్షణపు ఉత్సాహం మరువలేనివి.మేము మా రేజ్ రూమ్ విజన్‌ని వాస్తవంగా మార్చుకోవడానికి కొత్తగా వచ్చిన సంకల్పం,డ్రైవ్‌తో బయలుదేరాము.షార్క్ ట్యాంక్ అనేది ఒక పరివర్తన కలిగించే అనుభవం,మేము ఎల్లప్పుడూ ఎంతో ఆదరిస్తాము.

## మాధవరం కాంతారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వర్



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ నారాయణపేట జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఆనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధవరం కాంతారావు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

### – ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్



**బాలానగర్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత కూడా మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తెలిపారు. గురువారం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పైప్ లైన్ రోడ్ లో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి చర్యలు చేపట్టారు. కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యతో ఫతేనగర్ డివిజన్ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీంతో ఈ సమస్య పరిష్కారానికై స్థానిక ఎమ్మెల్యే కృష్ణారావుతో చర్చించి పాలకవర్గం నుండి నిధుల కేటాయించడం జరిగిందన్నారు. దశలో వారీగా డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కొరకు పనులు చేపడతామన్నారు. దీని ద్వారా డివిజన్ లోని పైప్లైన్ రోడ్, హరిజన బస్తీ, నేతాజీ కాలనీ, సర్దార్ పటేల్ నగర్, జవహర్ నగర్ కు డ్రైనేజీ సమస్య నుండి ఊరట కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, కృష్ణ చారి, వీరేశం గుప్తా, అల్లు పాల్గొన్నారు.

# ఇంటి యజమాని నిర్లక్ష్యం వ్యక్తి మృతి



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** నూతన భవన నిర్మాణానికి పాత నివాసాన్ని కూల్చుతున్న క్రమంలో వ్యక్తి మృతి చెందిన ఘటన కూకట్ పల్లి మూసాపేట్ లో జరిగింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మూసాపేట్ లో మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ తన పాత నివాసాన్ని తొలగించి భవన నిర్మాణానికి కూల్చివేతలు ప్రారంభించాడు. అంతకుముందు ఉదయం అద్దెకు ఉండే వారందరిని ఖాళీ చేయాలని తెలిపారు. స్వామి రెడ్డి అనే ఓ వ్యక్తి విషయం తెలియక మద్యం మత్తులో రాత్రి వచ్చి ఇంట్లో నిద్రించాడు. కూల్చివేతల నిమిత్తమై యజమాని కాంట్రాక్టర్ అప్పగించడంతో అతను ఎవరూలేరని అనుకొని జేసిబి తో పనులు ప్రారంభించాడు. శిథిలాల కింద ఓ వ్యక్తి ఉండడం, ఆర్తనాదాలు గమనించి చూడగా అప్పటికే మరణించడంతో మృతదేహాన్ని గాంధీకి తరలించారు. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## న్యాలట గ్రామంలో ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ

### – పాల్గొన్న ఎంపీ రంజిత్ రెడ్డి ఎమ్మెల్యే కాలే యాదయ్య





**చేవెళ్ల ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):** న్యాలట గ్రామంలో ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. మహా పడిపూజ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. అనంతరం శివ స్వాములతో కలిసి జ్యోతిర్లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, శివ స్వామి గుండాల రాములు సత్యం, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ పొట్ట దయాకర్ టిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా కార్మికురాలికి రావాల్సిన గ్రాడ్యుయేట్ ఇప్పించిన బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి బాలనగర్ ఇండస్ట్రియల్ ఏరియా లో "అశోక్ ఫ్యాబ్రికేషన్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీలో స్వప్న అనే కార్మికురాలు గత 16 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారు. కొన్ని అనివార్య కారణాలవల్ల కంపెనీకి కొన్ని రోజులు వెళ్లలేదు, ఆ తర్వాత కంపెనీకి వెళ్తే కంపెనీ యాజమాన్యం కంపెనీకి వద్దు అని యజమాన్యం పనిలో నుంచి తీసివేశారు. స్వప్న అనే కార్మికురాలు యజమాన్యంతో నేను కంపెనీకి వస్తాను తీసుకోండి అని ఎన్నిసార్లు చెప్పిన యజమాన్యం మాత్రం నిర్లక్ష్యం వహించి తీసుకోలేదు. ఆ తర్వాత కార్మికురాలికి ఏం చేయాలో అర్థం కాక గత 16 సంవత్సరాల నుంచి డ్యూటీ చేస్తున్న కాబట్టి నాకు రావలసిన గ్రాడ్యుయేట్ ఇవ్వాలని ఎన్నిసార్లు అడిగినా కంపెనీ యజమాన్యం నిర్లక్ష్యం వహిస్తూ రావాల్సిన గ్రాడ్యుయేట్ ఇవ్వకుండా బయటకు పంపేవారు. గత కొన్ని రోజుల తర్వాత ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తెలుసుకుని వాళ్ళకు తెలిసిన సన్నిహితుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికురాలికి రావాల్సిన గ్రాడ్యుయేట్ మొత్తం 50/-వేల రూపాయలను ఇప్పించారు. కార్మికురాలు స్వప్న మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, మనోజ్ కుమార్, అనిల్ కుమార్లు, దర్శన్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ రైతులను కాల్చి చంపుతున్నారు

### – ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ సుజాత పాల్
### – రైతు వ్యతిరేక ప్రభుత్వం మోడీ ప్రభుత్వం
### – టీపీసీసీ అధికార ప్రతినిధి డా సత్యం శ్రీరంగం."




**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** గాంధీ భవన్‌లో రైతులు వారి న్యాయమైన డిమాండ్ సాధన కోసం ఢిల్లీకి వెళ్తే వారిపై ఉక్కుపాదం మోపిన మోదీ ప్రభుత్వ తీరుపై గురువారం జరిగిన పత్రికా సమావేశంలో ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ సుజాత పాల్, టీపీసీసీ అధికార ప్రతినిది డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రైతులు వారి న్యాయమైన డిమాండ్ సాధన కోసం ఢిల్లీకి వస్తే, మోడీ రైతులకు వ్యతిరేకంగా పని చేస్తున్నారని, రైతులు పంటలకు కనీస మద్దతు ధరలను చట్టబద్ధం చేయాలని మోడీని కలవడానికి వస్తే ఒక యువ 20 ఏళ్ల రైతును మోడీ ప్రభుత్వం కాల్చి చంపిందని, న్యాయం కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తుంటే, మోడీ రైతులను కాల్చు చంపుతున్నారని అన్నారు. ఇది భారత్ పాక్ సరిహద్దులో జరుగుతున్న యుద్ధం కాదని, ఢిల్లీ-హరియాణా సరిహద్దులో అన్నదాతలు చేస్తున్న ఆందోళనల్లో రైతులపై మోడీ సర్కారు చేస్తున్న యుద్ధమని అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మళ్ళీ రైతులు ఉద్యమం చేస్తున్నారని, రైతు వ్యతిరేక ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం అని, గతంలో కూడా కేంద్రంలో అధికారంలో ఉన్న నిరంకుశ మోడీ ప్రభుత్వం ఉత్తర్ ప్రదేశ్ లో అధికార మదంతో రైతులని కారుతో తొక్కించి అనేక మంది రైతులు ప్రాణాలు కోల్పోవడానికి కారణమయిందని, రైతన్నలకు కాంగ్రెస్ పార్టీ ఆసరాగా నిలుస్తుందని, మోడీ ప్రజా వ్యతిరేకంగా పాలన చేస్తున్నారని, ప్రజలు తిరగబడే రోజులు వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు భవానీ రెడ్డి, వచన్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీనగర్‌లో వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయ శంకుస్థాపన మహోత్సవం

### – ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్, వెంకటేశ్వరరావు



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** కూకట్పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమంలో గురువారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బండి రమేష్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడెపు నాగరాజు, గొట్టిముక్కల భాస్కర్ రావు, సాదు ప్రతాప్ రెడ్డి, ఆలయ ఫౌండర్, చైర్మన్ మధుసూదన్ గుప్తా, ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, ట్రెజరర్ చిత్త భాస్కర్, సెక్రటరీ ప్రభాకర్, సతీష్, జగదీష్, సింగంశెట్టి రాజు, సునీల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో పక్కా మనమే గెలుస్తాం

– షాద్‌నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

– కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలు ఇంటింటికీ తీసుకెళ్లాలని విజ్ఞప్తి

– అందె మోహన్ ఆద్వర్యంలో యువజన కాంగ్రెస్ డోర్ టు డోర్ ప్రచారం పోస్టర్ల విడుదల





**కొత్తూరు ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన గ్యారెంటీ పథకాలు తెలంగాణ ప్రజల హక్కు పత్రమని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్లమెంటు ఎన్నికల్లో పక్క కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో య-ువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారానికి సంబంధించిన పోస్టర్లను స్థానిక నేతలతో కలిసి విడుదల చేశారు. రాబోయే ఎన్నికల్లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోకు అదనంగా కాంగ్రెస్ అమలు చేయబోయే ప్రణాళికను ప్రజల ముందుకు మరోసారి తీసుకువెళ్లేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పెరిగిన బడ్జెట్‌కు అనుగుణంగా చేయూత పథకం కింద రూ.4 వేల పెన్షన్ ఇస్తామని, గృహ జ్యోతి కింద ప్రతి నెల 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్‌ను అందిస్తామని పేర్కొన్నారు. ఉన్నత విద్య కోసం ప్రభుత్వం నుంచి ఉచితంగా రూ.15 లక్షల ఆర్థిక సహాయం, కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలను కార్యకర్తలు ప్రతి ఇంటికి చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇంటింటికి వచ్చే యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఇంట్లో ఎవరెవరికి ఏ పథకాలు అందుతున్నాయో ఉద్యోగస్తులు ఎంతమంది ఉన్నారు నిరుద్యోగులు ఎంతమంది ఉన్నారు ప్రతి వివరాలు అడిగి తెలుసుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందేమోహన్, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ ఖదీర్, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, బాలరాజ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, భార్గవ్ కుమార్ రెడ్డి, మన పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మణులకే కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట

– షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

– 70 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులు రూ. 70.8120 లక్షలు

– 28 మందికి షాది ముభారక్ రూ. 28.3248 లక్షల చెక్కుల పంపిణీ




**కొత్తూరు ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ సర్కార్ మహిళా మణులకు పెద్దపీట వేస్తోందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. గురువారం సరూర్నగర్ మండల కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలోని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. 70 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులు రూ. 70.8120 లక్షలు, 28 మందికి షాది ముభారక్ రూ. 28.3248 లక్షల చెక్కుల పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళాభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకువస్తుందని విడతల వారీగా వారికి అందజేస్తుందని తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500, టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, పేద మహిళలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ అమలుచేస్తామని చెప్పి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల ఆర్థిక సహకారం అందజేస్తున్నారని తెలిపారు. ఉగాది వరకు మరికొన్ని సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటికీ వస్తాయని తెలిపారు త్వరలోనే పేదలకు గృహాలకు 200 విద్యుత్ యూనిట్లు ఉచితంగా ఇస్తామని చెప్పారు ప్రస్తుతం ఆ ప్రక్రియ రాష్ట్రంలో వేగవంతంగా కొనసాగుతుందని తెలిపారు. చెక్కుల పంపిణీ సందర్భంగా స్థానిక తహసిల్దార్ పార్థసారధి ఎమ్మెల్యే శంకర్ కు శాలువాతో సన్మానించి పూల మొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, ఎంపీడీవో బన్సీలాల్, మధురాపురం ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, ఎలికట్ట ఎంపీటీసీ శ్రీశైలం, కౌన్సిలర్లు శ్రీనివాస్ మరియు శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగ్రతి బాలరాజ్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కొందుర్గు కృష్ణారెడ్డి, సయ్యద్ ఖదీర్ తదితరులు ఉన్నారు.

# ఎల్బీనగర్ జెడిసిగా ముకుంద్రరెడ్డి బాధ్యతలు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 22:** జోనల్ కమిషనర్గా ముకుంద రెడ్డి ఇన్ ఛార్జ్ గా బాధ్యతలు స్వీకరించారు. ఎల్బీ నగర్ జోనల్ కమిషనర్ గా ఉన్న పంకజ సెలవు పెట్టడంతో, ముకుంద రెడ్డి జోనల్ కమిషనర్ గా కార్యాలయంలో భాధ్యతలు చేపట్టారు.

# ఈశాన్య రాష్ట్రాల్లో జలమార్గాల అభివృద్ధికి ప్రాజెక్టులు

– ప్రారంభించిన కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్



**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** జలమార్గల అభివృద్ధికి ఈశాన్య రాష్ట్రాలు డిబ్రూఘ-ర్‌లోని బోగీబీల్, కరీంగంజ్‌లోని బదర్‌పూర్, ధుబ్రిలోని ఐడబ్ల్యూఏఐ పోర్ట్, త్రిపురలోని సోనాముర్‌లో చేసిన రూ.308 కోట్ల విలువైన పలు ప్రధాన ప్రాజెక్టులను కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాలు ఆయుష్ మంత్రి సర్బానంద సోనోవాల్ ప్రారంభించి అభివృద్ధికి పెద్దపీట వేశారు. డిబ్రూగఢ్ సమీపంలోని బోగీబీల్ వద్ద ప్యాసింజర్-కమ్-కార్గో టెర్మినల్, త్రిపురలోని సోనాముర్‌లో ఇన్‌ల్యాండ్ వాటర్ ట్రాన్స్‌పోర్ట్ టెర్మినల్, అస్సాంలోని కరీంగంజ్, బదర్‌పూర్‌లో అప్‌గ్రేడ్ టెర్మినల్‌లను ప్రారంభించారు. ఈ టెర్మినల్ ప్రాంతంలో కార్గో, ప్రయాణీకుల కోసం ఐ డబ్ల్యూని పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. వాణిజ్యం వృద్ధికి మార్గం సుగమం చేస్తుందన్నారు. ధుబ్రీలో కస్టమ్ ఇమ్మిగ్రేషన్ కార్యాలయం నిర్మాణానికి అలాగే జోగిఘోపా టెర్మినల్ కోసం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కొత్తగా ప్రారంభించబడిన బోగీబీల్ టెర్మినల్ దాదాపు రూ.50 కోట్ల పెట్టుబడితో నిర్మించబడుతోందన్నారు.

# మాస్టర్స్ ఫైనల్స్‌కు మారుతీ సుజుకి 'రాక్ ఎన్' రోడ్




**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** భారత దేశవు మాస్టర్స్ ఛాంపియన్షిప్ నార్త్ క్వాలిఫైయింగ్ లెగ్ ని అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్, రాక్ ఎన్ రోడ్ 44 జోన్ పూర్తి చేసినట్లు మారుతీ మార్కెటింగ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశాంక్ శ్రీవాస్తవ గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. 'రాక్ ఎన్' రోడ్ 44 మాస్టర్స్ నార్త్ జోన్ క్వాలిఫైయింగ్ లెగ్ జిమ్నీ యజమానులైన ఆఫ్-రోడింగ్ ఔత్సాహికుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన థ్రిల్లింగ్ ఆఫ్-రోడింగ్ ఛాంపియన్షిప్ అన్నారు. ఆఫ్-రోడింగ్ పట్ల వారి మక్కువను కనిపెట్టి, సవాళ్లతో కూడిన భూ భాగాలను జయించడం ద్వారా, వారి జిమ్నీ సామర్థ్యాలను పరీక్షించడానికి వారికి వేదికను అందించడంతోపాటు, సారూప్యత గల సాహస ఔత్సాహికులను ఒకచోట చేర్చే లక్ష్యంతో ఈ విశిష్ట ఈవెంట్ పరిచయం చేయబడిందన్నారు. నార్లో ఇటీవల ముగిసిన క్వాలిఫైయింగ్ లెగ్లో ఢిల్లీ, చండీగఢ్ నగరాల్లో అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు తెలిపారు.

# యువత క్రీడల పట్ల మక్కువ కలిగి ఉండాలి

– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

– యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):** టెక్నాలజీ వైపు దూసుకు వెళ్తున్న యువత క్రీడలపై కూడా మక్కువ ఎక్కువ పెంచుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆరుట్లలో వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా గురువారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని క్రీడలు స్నేహభావం సోదరభావం పెంపొందిస్తాయని మానసికంగా శారీరకంగా ఉల్లాసాన్ని కల్గిస్తాయని ఆయన అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు దేహదారుడ్యాన్ని కలిగిస్తాయని క్రీడల్లో క్రీడాకారులు క్రీడా నైపుణ్యంతో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని క్రీడాకారులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు రావుల భాష ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ నాయకులు గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, వెదిరే రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రధానిగా మూడోసారి మోడీ గెలుపు తథ్యం

– ఎంపీ గెలిపే లక్ష్యంగా పనిచేయాలి – నిర్మల్ బిజెపి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి
– కందవాడ గ్రామంలో జెండా ఆవిష్కరణ చేసిన నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రత్నం



**చేవెళ్ల ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):** విజయ సంకల్ప యాత్రలో భాగంగా చేవెళ్ల మండలం కందవాడ గ్రామంలో ఉపసర్పంచ్ గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ జెండావిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశానికి మూడోసారి ప్రధానమంత్రిగా మోడీ గెలుపు తథ్యమన్నారు. దేశానికి మోడీ సేవలు అవసరం అన్నారు. ప్రతి బిజెపి కార్యకర్త పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గెలిపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. దేశ ప్రజల చిరకాల వాంఛ అయోధ్య రామ మందిరం అని అలాంటి అయోధ్య రామ మందిరం నిర్మించిన ఘనత మోడీకి దక్కుతుందన్నారు. దేశంలో మోడీ తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకం అన్నారు. టిఆర్ఎస్ కుటుంబ పాలనను రాష్ట్ర ప్రజలంతా తిరస్కరించారని కలిబొల్లి మాటలు చెప్పి సాధ్యం కానీ హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఈ పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీని ప్రజలు విస్మరిస్తారు అన్నారు. ప్రజలంతా మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని మరోసారి మోడీని ప్రధానిగా గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, భుజంగారెడ్డి, బూత్ అధ్యక్షులు శేరి బల్ రెడ్డి, శంకర్ సింగ్, వెంకటేష్ గిరిగళ్ల నరేష్ కుమార్, కేశపల్లి రాఘవరెడ్డి, మహేందర్ రెడ్డి, గుర్రాల మహేశ్వర్ రెడ్డి చాకలి నవీన్, తెలుగు మహేష్, వడ్ల శ్రీకాంత్ చారి, అజయ్, కార్తీక్, బిజెపి సీనియర్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్ ముంపు సమస్య శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి22 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి పరిధిలోని లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా రూ. 4 కోట్ల రూపాయల అంచనావ్యయం తో చేపడుతున్న బాక్స్ కల్వర్ట్ మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులను పరిశీలించిన గౌరవ ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా 4 కోట్ల రూపాయల నిధులతో చేపడుతున్న బాక్స్ కల్వర్ట్ మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులను పరిశీలించడం జరిగినది అని,పనులు త్వరితగతిన చేపట్టాలని, పనులలో వేగవంతం పెంచాలని,పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించకూడదని ,పనుల నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు. కల్వర్ట్ నిర్మాణము పై అధికారులకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది.

ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుంది అని,ఎంతో మంది ప్రయాణికులకు, వాహన దారులకు సాంత్వన చేకూరునని ఎమ్మెల్యే గాంధీ తెలియజేశారు. అదేవిధంగా వర్షం పడుతున్న ప్రతి సారి లింగంపల్లి అండర్ బ్రిడ్జి నీటితో నిండి పోవడం వలన పరిసర ప్రాంత ప్రజలకు, వాహన దారులకు ,ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అని,ఈ సమస్యను పరిగణలోకి తీసుకుని శాశ్వత పరిష్కారం చేపట్టడానికి గాను,శాశ్వత పరిష్కారం దిశగా అండర్ బ్రిడ్జి నుండి వరద నీటి కాల్వ మరియు బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నామని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ముంపు సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని, శాశ్వత ప్రాతిపదికన పనులు చేపడుతామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. శేరిలింగంపల్లి లో అనేక రోడ్లు, లింక్ రోడ్లు, ఫ్లై ఓవర్ లు,అండర్ పాస్ లు నిర్మించి ప్రజలకు సుఖవంతమైన ట్రాఫిక్ రహిత సమాజాం కోసం కృషి చేశామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వీరేశం గౌడ్,మోహన్ గౌడ్, హఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరి గౌడ్,దొడ్ల రామ కృష్ణ గౌడ్, గడ్డం రవి యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## వయస్సు-సంబంధిత మచ్చల
# క్షీణత పోషకాహార పాత్ర మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి):** డాక్టర్ సంతోష్ , విట్రియో రెటినాల్ సర్జన్, మాక్సివిజన్ గ్రూప్ ఆఫ్ ఐ హాస్పిటల్ వయసు–సంబంధిత మచ్చల క్షీణత అనేది ప్రగతిశీల కంటి పరిస్థితి, ఇది ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది వ్యక్తులను ప్రభావితం చేస్తుంది, ముఖ్యంగా 50 మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు. వృద్ధులలో దృష్టి కోల్పోవడానికి ఇది ప్రధాన కారణం. ఏ ఎం డి ప్రధానంగా రెటీనా మధ్యలో ఉన్న చిన్న ప్రాంతమైన మాక్యులాపై ప్రభావం చూపుతుంది,ఇది చదవడం,డ్రైవింగ్ చేయడం ముఖాలను గుర్తించడం వంటి కార్యకలాపాలకు అవసరమైన పదునైన, కేంద్ర దృష్టికి బాధ్యత వహిస్తుంది. మాక్యులా క్షీణించడంతో, ఇది గణనీయమైన దృష్టి లోపం తీవ్రమైన సందర్భాల్లో అంధత్వానికి దారితీస్తుంది. ఏ ఎం డి కి చికిత్స లేనప్పటికీ, పోషకాహారంతో సహా కొన్ని జీవనశైలి కారకాలు పరిస్థితిని అభివృద్ధి చేసే ప్రమాదాన్ని తగ్గించడంలో,దాని పురోగతిని మందగించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. నిర్దిష్ట పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల కళ్లను రక్షించడంలో, ఆరోగ్యకరమైన దృష్టిని కాపాడుకోవడంలో సహాయపడుతుందని పెరుగుతున్న పరిశోధనా విభాగం సూచిస్తుంది. బచ్చలికూర, కాలే, కొల్లార్డ్ గ్రీన్స్ వంటి ఆహారాలలో లుటిన్ మరియు జియాక్సంతిన్ పుష్కలంగా ఉంటాయి,అలాగే కంటి ఆరోగ్యానికి అవసరమైన ఇతర విటమిన్లు,ఖనిజాలు ఉంటాయి. వయస్సు–సంబంధిత మచ్చల క్షీణత అనేది ప్రబలంగా,వినాశకరమైన కంటి పరిస్థితి, ఇది ప్రధానంగా వృద్ధులను ప్రభావితం చేస్తుంది. వయస్సు,జన్యుశాస్త్రం వంటి కొన్ని ప్రమాద కారకాలు సవరించబడనప్పటికీ, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్‌తో కూడిన పోషకమైన ఆహారంతో సహా ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించడం కంటి ఆరోగ్యానికి తోడ్పడుతుంది ఏ ఎం డి అభివృద్ధి, పురోగతి ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కంటి సంరక్షణ నిపుణుడు, నమోదిత డైటీషియన్‌తో సంప్రదించడం వలన పోషకాహారాన్ని ఆప్టిమైజ్ చేయడానికి, జీవితాంతం ఆరోగ్యకరమైన దృష్టిని నిర్వహించడానికి వ్యక్తిగతీకరించిన సిఫార్సులను అందించవచ్చు.

## బీజేపీ చేపట్టిన విజయ సంకల్ప యాత్రలో భాగంగా
# నాగర్‌గూడ నుండి షాబాద్, హైతాబాద్ మీదుగా రామాంజపూర్ వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ




**షాబాద్ ప్రజాజ్యోతి ప్రతినిధి(21.02.2024)...** ఈ యాత్రలో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ %ఎ% లక్ష్మణ్ గారు, నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు, చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు, చేవెళ్ల అసెంబ్లీ మాజీ శాసనసభ్యులు కే ఎస్ రత్నం గారు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్ గారు, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి గారు, అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి గారు, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి గారు, షాబాద్ మండలం అధ్యక్షులు కిరణ్ గారు,రాము, మానయ్య, గుత్తి సురేష్, కూతురు మహేందర్, మహేష్, మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చా.. పైసలు, పైరవీల కోసం కాదు

– బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డివి దిగజారుడు వ్యాఖ్యలు
– మహేశ్వర్ రెడ్డి ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా సిద్ధం
– చేవెళ్ళ ఎంపీ డాక్టర్ జి రంజిత్ రెడ్డి ప్రతి సవాల్



**మొయినాబాద్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):** తనకు రాజకీయంగా జన్మనిచ్చిన చేవెళ్ల ప్రాంత పేద ప్రజలకు సేవ చేయడానికే తాను రాజకీయాల్లోకి వచ్చానని, పైసలు సంపాదించాలన్న యావతో మాత్రం కాదని చేవెళ్ళ ఎంపీ డాక్టర్ జి.రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని, ఆయన దిగజారుడుతనానికి ఆ వ్యాఖ్యలే నిదర్శనమని ఖండించారు. మహేశ్వర్ రెడ్డి చేసిన ఆరోపణలు ఆయన నిరూపిస్తే తాను దేనికైనా సిద్ధమని రంజిత్ రెడ్డి ప్రతి సవాల్ విసిరారు. చేవెళ్ళకి వచ్చిన మహేశ్వర్ రెడ్డి ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చెబుతూ ప్రెస్ మీట్ లో మాట్లాడటం నిజంగా దారుణమని రంజిత్ రెడ్డి ఖండించారు. ఏదైనా అంశంపై మాట్లాడే ముందు వాస్తవాలు తెలుసుకొని వ్యాఖ్యానించాలని సూచన చేశారు. సీతారాంపూర్ భూముల వ్యవహారంలో తన పాత్ర అసలు ఏమీ లేదనీ చెప్పుకొచ్చారు. అసలు ఆ వ్యవహారమే తాను ఎంపీ కాకముందే జరిగిందని, ఈ విషయం మహేశ్వర్ రెడ్డి ముందు తెలుసుకోవాలని చెప్పారు. తాను అసైన్డ్ భూములు తీసుకున్నట్టు ఒక్క ఉదంతమైనా రుజువు చేయగలరా అని ప్రశ్నించారు. ఇక తనని కేటీఆర్ బినామీ అంటూ ఆరోపణలు చేయడం ఎంత మాత్రం సరికాదని అన్నారు. ఆ విధంగా తనకు ఒక్క అడుగు భూమి ఉందని నిరూపించినా తాను దేనికైనా సిద్ధమని రంజిత్ రెడ్డి సవాల్ విసిరారు.

# ప్రభుత్వ భూములను భూ కబ్జాదారుల నుంచి కాపాడాలి

– అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గొడ్కండ్ల ప్రవీణ్ – మైనింగ్ నిలుపుదలకై ఆమరణ నిరాహార దీక్ష
– దీక్షకు అనుమతి ఇవ్వాలని ఏసీపికి వినతి



**యాచారం, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని ప్రభుత్వ భూముల్ని కాపాడాలని కోరుతూ మొండి గౌరెల్లికి చెందిన అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గొడ్కండ్ల ప్రవీణ్ ఇబ్రహీంపట్నం ఏసీపికి వినతి అందజేశారు. అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ 68, 127 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిలో కొంతమంది భూకబ్జాదారులు అక్రమంగా భూకబ్జాలకు పాల్పడ్డారని ఈ విషయమై ఇదివరకే జిల్లా కలెక్టర్, మండల తహసిల్దార్ కు అనేక పర్యాయాలు విన్నవించినా స్పందన కొరవడిందని అన్నారు. 19 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో కొందరు ప్రైవేటు వ్యక్తులు మైనింగ్ ఏర్పాటు చేస్తున్నారని మైనింగ్ ఏర్పాటుతో గ్రామంలో అనేక సమస్యలు ఉత్పన్నం కావడంతోపాటు పంట పొలాలు నాశనమయ్యే పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రభుత్వ భూములను భూకబ్జాదారుల నుంచి కాపాడాలని మైనింగ్ ఏర్పాటుతో గ్రామంలో ఉత్పన్నమయ్యే పరిస్థితుల దృష్ట్యా మైనింగ్ అనుమతిని రద్దు చేయాలన్నారు. ఈ విషయమై గ్రామ పరిధిలో ఆమరణ నిరాహార దీక్షకు సంకల్పించినట్లు పేర్కొంటూనే దీక్షకు అనుమతి ఇవ్వాలని ప్రవీణ్ కోరారు. సర్వే నెంబర్ 68, 127లలో ప్రభుత్వ భూమికి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని, సర్వే నెంబర్ 19లో ఏర్పాటుచేసిన మైనింగ్ పనుల అనుమతిని రద్దు చేయడంతో పాటు ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన భూకబ్జాదారులను శిక్షించాలని ఎసిపిని కోరారు.

### ఘనంగా ధ్వజస్తంభ,

# ఆదిత్యాది నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

– ప్రత్యేక పూజలో పాల్గొన కార్పొరేటర్ పద్మారెడ్డి

**మేడిపల్లి ఫిబ్రవరి22 ప్రజాజ్యోతి** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వెస్ట్ భీమ్ రెడ్డి నగర్ లో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగినటువంటి ధ్వజస్తంభ, ఆదిత్యాది నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వారితో పాటుగా కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు, కాలనీవాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నడం జరిగింది.



# ఆటో బోల్తా పడి మహిళ మృతి



**చేవెళ్ల ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో ఆటో బోల్తా పడి మహిళ మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చేవెళ్ల మండలం ఊరెళ్ళ వాగు వద్ద వంతెన పైనుంచి వెళ్తున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడింది ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న రామన్న గూడ గ్రామానికి చెందిన లక్ష్మమ్మ అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు.

### నూతన గృహప్రవేశానికి హాజరైన

# కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా

**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండల గౌడ సంఘం అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకాంచి రవీందర్ గౌడ్ స్వగృహంలో జరిగిన శ్రీ సత్యనారాయణ స్వామి పూజా కార్యక్రమానికి,అలాగే కమలయ్య గారి వెంకటేష్ కూతురు నూతన గృహంలో జరిగిన సత్యనారాయణ స్వామి పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, వారి వెంట ఈ కార్యక్రమలలో వారాల గణేష్, వంజరి గౌరీ శంకర్, వంజరి నాగభూషణం, ఈసారపు శ్రీనివాస్ గౌడ్, దేవన బోయిన కృష్ణ, లస్కరి ఆంజనేయులు, నారాయణ, సంగని భారత్, సోను, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివ ప్రసాద్ గౌడ్( నాని) తదితరులు ఉన్నారు.



### ఈ నెల 26 వ తేదీ సోమవారం నుండి

# పొద్దు తిరుగుడు విత్తనాల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

– సిద్దిపేట నియోజకవర్గ సన్ ఫ్లవర్ పండించిన రైతులు సద్వినియోగం చేసుకోవాలి
– ఫలించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కృషి
– నియోజకవర్గ సన్ ఫ్లవర్ రైతులతో టెలీ కాన్ఫరెన్స్
నిర్వహించి రైతులకు శుభవార్త చెప్పిన ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట లో పొద్దు తిరుగుడు సాగు చేసిన 3వేల మంది రైతులకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు శుభవార్త చెప్పారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సన్ ఫ్లవర్ రైతులతో టేలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.సన్ ఫ్లవర్ పండించిన రైతుల బయట మార్కెట్ లో అమ్ముకొని నష్ట పోతున్నారని, గత సంవత్సరం కూడా సిద్దిపేట లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ఈ సారి కూడా కొనుగోలు చేయాలని దృష్టికి వచ్చిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సన్ ఫ్లవర్ రైతులకు కనీస మద్దతు ధర 6760 ఇవ్వాలని కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసి రైతులు నష్ట పోకుండా చూడలని ఉదయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కి తెలియజేశారు. మధ్యాహ్నం వరకు ప్రభుత్వం స్పందించి ఈ నెల 26 నుండి 6760మద్దతు ధర ఇస్తూ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించారని చెప్పారు..గత సంవత్సరం కూడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ఈ సారి కూడా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం ఇస్తునట్లు చెప్పారు.. 26 నుండి సిద్దిపేట నియోజకవర్గం లో సిద్దిపేట మార్కెట్ యార్డ్ లో, చిన్నకోడూరు మార్కెట్ యార్డ్ లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. 6760మద్దతు ధర చెల్లిస్తారని రైతులు ఎవరు కూడా తొందరపడి ప్రయివేట్ మార్కెట్ లో అమ్మొద్దు నష్ట పోవొద్దు అని సూచించారు. 26 న మార్కెట్ యార్డ్ లో ప్రారంభం అయ్యే కొనుగోలు కేంద్రల్లోనే అమ్మాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు

**– ఫలించిన హరీష్ రావు కృషి**
**– హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు**

నాడు అయిన...నేడు అయిన సిద్దిపేట రైతులకు కష్టం కాకుండా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అండగా ఉంటారని మరో సారి నిదర్శనం అని చూపారు... సన్ ఫ్లవర్ గతం లో ప్రభుత్వం కొన్నది ఈ సారి కూడా కొనాలి అని హరీష్ రావు దృష్టికి వచ్చిన మరు క్షణమే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేల కృషి చేశారు.. ఎల్లప్పుడూ మాకు అండగా ఉండే హరీష్ రావు కి హర్షము వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కొనుగోలు కేంద్రం అదేవిదంగా 6760 మద్దతూ ధర ప్రకటించడం ఇది హరీష్ రావు కృషి తోనే అని వారు అన్నారు.

# సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

– అమ్మవారికి నిలువెత్తు బంగారం – అందరూ చల్లగా ఉండాలి
– అన్ని వర్గాల వారు సుఖ సంతోషాలతో ఉండాలి
– హామీలకు ఎటువంటి ఆటంకం లేకుండా అమలు కావాలి
– ప్రజలందరికీ లబ్ధి చేకూరాలి



**హుస్నాబాద్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలో సమ్మక్క సారలమ్మ లను గురువారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి నిలువెత్తు బంగారాన్ని సమర్పించుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదం తీసుకున్నాం అని తెలిపారు. అందరూ చల్లగా ఉండాలని కోరుకున్న అన్నారు. రాబోయే కాలంలో మంచి వర్షాలు పడి రైతులు అన్ని వర్గాల వారు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. కొత్తగా ఏర్పడినటువంటి ప్రభుత్వంలో ఇచ్చినటువంటి హామీలు ఎటువంటి ఆటంకం లేకుండా అన్ని అమలై ప్రజలందరికీ లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వానికి మార్గదర్శనమిచ్చి ఆశీర్వదించాలని వేడుకున్నానని వెల్లడించారు.



## నేటి యువత ఫిజికల్ డైరెక్టర్ రాజామల్లయ్య ను ఆదర్శంగా తీసుకోవాలి

– 53 ఏళ్ల వయసులో కూడా హాఫ్ మారతాన్ 21కె అభినందనీయం

– హుస్నాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న



**హుస్నాబాద్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):** నేటి యువత ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజామల్లయ్య ఆదర్శంగా తీసుకొని తమ ఫిట్ నెస్ ను పెంపొందించేందుకు ప్రతిరోజు పరుగెత్తాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న పిలుపునిచ్చారు. గురువారం హుస్నాబాద్ పట్టణానికి చెందిన ఫిజికల్ డైరెక్టర్ జన్మదిన సందర్భంగా 21 కిలోమీటర్ల దూరం (హాఫ్ మారథాన్) పరుగెత్తడం అభినందనీయమని అన్నారు. 53 ఏళ్ల వయసులో కూడా హాఫ్ మారథాన్ దూరం పరిగెత్తి యువతకు ఎంతో స్ఫూర్తిగా నిలిచారన్నారు. విందులు, కేక్ కటింగ్ లకు ప్రాధాన్యత ఇవ్వకుండా పుట్టిన రోజున అందరూ ఎంతో కొంత దూరాన్ని పరిగెత్తి తమ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని రజిత వెంకన్న సూచించారు. అంతకుముందు పట్టణంలోని గాంధీ చౌరస్తాలోని మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించి కరీంనగర్ రోడ్ లోని కొండాపూర్ గ్రామానికి మూడుసార్లు పరిగెత్తి రాజమల్లయ్య హాఫ్ మారథాన్ రన్ 21 పూర్తి చేయగా ఆయన ను మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న పూలమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. హుస్నాబాద్ ప్రాంతంలో ఎంతో మంది క్రీడాకారులు ఉన్నారని అందరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఇలాంటి రన్ లు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ రాజామల్లయ్య మాట్లాడుతూ తన 50వ జన్మదినం నుండి 21 కే (హాఫ్ మారథాన్) ప్రతి ఏటా ఇప్పటివరకు 4 సార్లు హాఫ్ మారథాన్ ను పూర్తి చేసినట్లు తెలిపారు. కాగా తన పుట్టినరోజు ఎంతో సంతోషంగా ఉంటుందని ఆ ఉత్సాహంతోనే 21 కె పూర్తి చేశానని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అందరూ పాటుపడాలని రాజామల్లయ్య కోరారు. హాఫ్ మారథాన్ పూర్తి చేయడం పట్ల రాజామల్లయ్య ను అభినందిస్తూ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అయి-ఎలేని అనితారెడ్డి, హుస్నాబాద్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కేడం లింగమూర్తి, హుస్నాబాద్ రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల వెంకన్న, స్ఫూర్తి సంస్థ అధ్యక్షులు పందిల్ల శంకర్, మిత్రమండలి -87 ప్రధాన కార్యదర్శి దొడ్డి శ్రీనివాస్, ఏజిపి న్యాయవాది కన్నోజు రామకృష్ణ, హుస్నాబాద్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి హసన్, వాలీబాల్ సీనియర్ క్రీడాకారులు ఎండి అఫ్జల్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కోమటి సత్యనారాయణ, మిత్రమండలి- 87 కోశాధికారి పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి చిత్తారి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు కానుగుల మోహన్, గుండోజు రాజేంద్రప్రసాద్, యువ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కేడం శివ, ఆర్టీసీ నాయకులు మహేందర్, వెలుగు సాహితీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పోలోజు రాజకుమార్ తోపాటు ఆయన సతీమణి లలితా దేవిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## రైతు బంధు కోసం అన్నదాతల ఎదురు చూపులు



**నంగునూరు ప్రజా జ్యోతి :** రాష్ట్రంలోని రైతులు రైతు బంధు కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్నారునిత్యం తమ బ్యాంక్ ఖాతాలు చెక్ చేసుకుంటున్నారు. రైతు బంధు పడిందా లేదా అని చర్చించుకుంటున్నారు. ఏఊర్లో చూసినా ఇదే చర్చ. అయితే ఇప్పటివరకు మూడెకరాలలోపు రైతులందరికీ అకౌంట్లో సొమ్ము జమ చేశామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నా. క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి ఉందా? అన్నది డౌటే.. చాలా మంది మూడెకరాల లోపు భూమి ఉన్న సైతం తమకు రైతు బంధు పడలేదనిచెబుతున్నారు. దీంతో ఈ పథకం మీద నీలినీడలు కమ్ముకున్నాయి. రైతు బంధు పథకం ముఖ్య ఉదేశ్యం రైతులకు పెట్టుబడి సహాయం అందించడం అంతే కాకుండా వారికి అవసరమైన విత్తనాలు కొనుగోలుకి మరియు పంట దిగుబడి తగ్గించే పురుగుల సంహారానికి పురుగుల మందు కొనుగోలుకి మరియు వ్యవసాయ కూలీల ఖర్చులకు ఆ నాటి తెలంగాణ ప్రభుత్వం అందించే రైతుబంధు చాలా ఉపయోగకరంగా ఉండేది.రైతుకు లబ్ధి చేకూరే విధంగా ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది రైతు భరోసా దేవుడెరుగు. రైతు బంధు కోసం ఆపసోపాలు వేయికండ్లతో అన్నదాతల ఎదురుచూపులు ఎన్ని ఎకరాల వరకు ఇచ్చారు? ఎంతమందికి ఇచ్చారు..? సర్కారు నుంచి నో క్లారిటీ అడిగితే ఎదురుదాడి నిలదీస్తే నిందలు సీజన్ పోతున్నా కనికరించని సర్కారు దిక్కుతోచని స్థితిలో రైతులు వాస్తవానికి ఈస్కీమ్ కేసీఆర్ మానస పుత్రిక పెట్టుబడి పెట్టే సాయంలో రైతుల దగ్గర డబ్బు ఉంటే వాళ్లు అప్పు చేయాల్సిన అవసరం ఉండదన్న గొప్ప లక్ష్యంతో గత ప్రభుత్వం ఈ స్కీమ్ తీసుకొచ్చిందిరైతు భరోసా దేవుడెరుగు రైతు బంధు కోసం ఆపసోపాలు పడాల్సి వస్తుంది. వేయికండ్లతో అన్నదాతల ఎదురుచూపులు తాము పవర్ లోకి రాగనే ఎకరానికి రూ.15,000 ఇస్తామన్నారు. దీంతో రైతులు నమ్మి ఆ పార్టీకి ఓటేశారు నిజానికి కాంగ్రెస్ హామీ ప్రకారం.. రైతులకు ఎక్కువ సొమ్ము రావాలివారితో పాటూ రైతు కూలీలకు కౌలు రైతులకు కూడా పరిహారం అందాల్సి ఉంది. అయితే ప్రస్తుతం రైతు బంధు పథకమే అమలు కావడం లేదు.సీజన్ పోతున్నా నేటి వరకు పూర్తి స్థాయిలో రైతు బంధు రాక అవస్థలు పడుతున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ కనికరించని సర్కారు ఎన్ని ఎకరాల వాళ్లకు ఇచ్చారు ఎంతమందికి ఇచ్చారు సర్కారు నుంచి నో క్లారిటీ అడిగితే ఎదురుదాడి నిలదీస్తే నిందలు ఉచిత విద్యుత్ఆరోగ్య శ్రీ అన్న పథకాల పేరు చెప్పగానే అందరికీ టక్కున వైఎస్సార్ గుర్తొస్తారు. అలాగే రైతు బంధు రైతు బీమావంటి స్కీముల పేరు చెబితే కేసీఆర్ గుర్తొస్తారు.

## తెలంగాణా కన్స్యూమర్ ఫోరం రాష్ట్ర సమావేశం



**సిద్దిపేట (దుబ్బాక) ప్రజాజ్యోతి :** తెలంగాణా కన్స్యూమర్ ఫోరమ్ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు అంబురాతోడ్ గారి నెతృత్వం లో మలక్ పేట్ ముసరాంబగ్ లో రాష్ట్ర కమిటీ బలోపేతం కోసం ప్రతిష్ట మైన భవిష్యత్తు కార్యాచరణ సమావేశం ప్రతి విషయం లో స్టేట్ ఐడి కాడ్ కానీ జిల్లా కమిటీల ఏర్పాట్లు అలాగే రాష్ట్ర సమావేశలు జరుపే విషయంలో లోటుపాట్లు క్లుప్తంగా వివరించడం అలాగే రాష్ట్ర కమిటీ పుణపరిశీలన అలాగే అన్ని విషయలలో చర్చించిన సమావేశం పాల్గొన్నా జాతీయ కన్వీనర్ సింపల్ రాతోడ్, రాష్ట్ర లీగల్ అడ్వైసర్ కర్ణాకర్ రెడ్డి, అధికార ప్రతినిధి డా కొత్వల్ దయానంద్, రాష్ట్ర ప్రింట్ మీడియా ప్రెసిడెంట్ డా పెంటమ్ స్వామి, రాష్ట్ర ఉప అధ్యక్షులు వేణుగోపాల్, యాదయ్య,ఎకంబరం, శకుంతల,లక్ష్మి నారాయణ, జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

## నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా

– టీఎస్ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ జానకిరాములు

– జిల్లా విద్యుత్శాఖ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం





**మెదక్ ప్రజాజ్యోతి :** వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులు, సిబ్బందిని టీఎస్ ఎన్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జానకిరాములు ఆదేశించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు గురువారం జిల్లా కార్యాలయంలో విద్యుత్ అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ.. రైతులు, వ్యాపారులు, వినియోగ దారులందరికీ నాణ్యమైన విద్యుత్తును సంపూర్ణంగా అందించేందుకు డిస్కం సిద్ధంగా ఉందన్నారు. రైతులకు గతం కంటే మెరుగ్గా మరిన్ని గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. డిమాండ్కు తగినంతగా విద్యుత్ సరఫరా చేసే సామర్థ్యం ఉన్న విషయాన్ని ప్రజలకు వివరించాలని తెలిపారు. విద్యుత్ లైన్లలో సమస్యలపై దృష్టి సారించాలన్నారు. విద్యుత్ వినియోగదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, వ్యవసాయం, గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరా జరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండి.. నిత్యం విద్యుత్ సరఫరాను పర్యవేక్షించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఈ కృష్ణారావు, ఏడీఈ మోహన్ బాబు, ఏఈ జావేద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాకొద్దు ఆ ఫ్యాక్టరీ: బిజెపి నాయకులు అశోక్ సాదుల



**శివంపేట ప్రజాజ్యోతి :** శివ్వంపేట మండలంలోని ఉసిరికపల్లి గ్రామ పరిధిలో కొత్తగా ఫెర్మాక్ బయో ప్రైవేట్ లిమిటెడ్ అనే కెమికల్ పరిశ్రమ ఏర్పాటుకు నిర్మాణ పనులు జరుగుతున్నాయని భారతీయ జనతా పార్టీ యువ నాయకుడు అశోక్ సాదుల అన్నారు.అనంతరం అశోక్ సాదుల మాట్లాడుతూ.. మాకొద్దు ఆ ఫ్యాక్టరీ అని తెలిపారు,ఈ ఫ్యాక్టరీకి మా గ్రామపంచాయతీ నుంచి అలాగే హెచ్ఎండిఎ నుంచి అనుమతులు రాకుండానే ఈ పరిశ్రమను నిర్మిస్తున్నారు.ఈ కెమికల్ పరిశ్రమ ఏర్పాటు వల్ల ఉసిరికపల్లి గ్రామంలో గ్రామ ప్రజలు, పశువులు, పంట పొలాలు, బోరు బావులు, భూగర్భ జలాలు, చెరువులు, కుంటలలో నీరు, గాలి కలుషితమయ్యే అవకాశం ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మన మండలంలో ఉన్న నవాబ్ పేట గ్రామాన్ని ఉదాహరణకు తీసుకున్నట్లయితే ఆ గ్రామంలో రసాయన పరిశ్రమల వల్ల ఆ గ్రామ ప్రజలకు ఎంత ఇబ్బంది కలుగుతుందో మనకు తెలిసిన విషయమే. మా గ్రామంలో ఈ కంపెనీ ఏర్పాటు అయితే కాలుష్య సమస్యలు తలెత్తుతాయని ప్రజలు రోగాల బారిన పడతారన్నారు. ఇప్పటికే మా గ్రామ శివారులో పెద్ద పెద్ద క్రషర్ మిషన్లు ఏర్పాటు చేశారని వాటి శబ్దాల వల్ల ప్రశాంతంగా నిద్ర పోలేకపోతున్నామన్నారు. అలాగే ఇటీవలే ఆరుగొండ ఇన్ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ అనే బ్రిక్స్ కంపెనీ ఏర్పాటు చేయడం జరిగింది. అందులో నుంచి కలుషితమైన నీరు వచ్చి గ్రామ చెరువులో పడుతున్నాయని తెలిపారు ఇలా మా ఉసిరిక పల్లి గ్రామంలో ఉన్న కంపెనీల వల్ల, కెమికల్ ఫ్యాక్టరీ వల్ల భారీ ఎత్తున గ్రామ ప్రజలు రోగాల బారిన పడతారని తెలియజేశారు. గతంలో అశోక్ సాదుల గారు కలెక్టర్ గారికి, కాలుష్య నియంత్రణ అధికారి గారికి, హెచ్ఎండిఎ అధికారులకు ఫిర్యాదు చేశానని తెలియజేశారు. కావున కలెక్టర్ గారు, కాలుష్య నియంత్రణ అధికారులు, మా గ్రామ ప్రజల యందు దయ తలచి ఈ కంపెనీల పైన తగిన చర్యలు తీసుకోనీ మూసి వేయగలరని కోరారు. లేనియెడల గ్రామ ప్రజలందరితో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలియజేశారు.

## ఆడపిల్లలు పై చదువులు చదివి ఎదిగేలా ప్రోత్సహించాలి

– బాల్య వివాహాలు నిర్మూలించాలి

– ఆడపిల్ల పై వివక్షకు 1098 టోల్ ఫ్రీ నంబర్‌లో పిర్యాదు చేయాలి

– బేటి బచావో బేటి పడావో సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**మెదక్ ప్రజాజ్యోతి :** ఆడపిల్లలపై వివక్ష జాఢ్యాన్ని రూపు మాపాలంటే వ్యవస్థలో మార్పు రావాలని అందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం బెటి పడావో బెటి బచావో కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆడపిల్లలను రక్షించడం, చదివించడం వలన సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆడ పిల్లలు వివక్షకు గురవుతున్నారని అన్నారు. ఈ జాఢ్యాన్ని రూపుమాపాలంటే ముందు కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలని అందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలని అన్నారు. అమ్మయిలు ధైర్యంగా సమస్యలను ఎదుర్కొని, బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. పాఠశాలలలో విద్యార్థి, విద్యార్థినిలకు చట్టాలపై అవగాహన, ప్రతి అంశం పై చర్చించే అవగాహన ఉండాలన్నారు. సమాజంలో అమ్మయిలు స్నేహితులకు గాని, తమ తోటి వారు సమస్యలలో ఉన్నప్పుడు ధైర్యంగా ఎదుర్కొనేందుకు తోడ్పాటు అందించాలని సూచించారు. తల్లి తండ్రులు, టీచర్లు స్నేహాభావంతో ఉన్నపుడు సమాజంలో అమ్మయిలు ఎదుర్కొంటున్న సమస్యలను వారితో ధైర్యంగా చెప్పగలుగుతారని తెలిపారు. అధికారులు, ఎన్జీఓలు గ్రౌండ్ స్థాయిలో విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని, అమ్మయిలను గర్భస్థ శిశువు నుండి కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలని సూచించారు. అనంతరం బాలికలు సమాజానికి మణిహారం, బాలికలకు రక్షణ కల్పిద్దాం వారి బంగారు భవితకు పునాది వేదం స్వేచ్ఛా యుతమైన వాతావరణం మరియు పోషకాహారం అందించి వారి అభివృద్ధికి తోడ్పడుదాం బాలికలను బ్రతకనిద్దాం, చదవనిద్ధం 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేద్దాం మన వంతు సహాయం అందించి బంగారు తెలంగాణకు బాటలు వేద్దామని కలెక్టర్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. బేటీ బచావో– బేటీ పఢావో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ మహేందర్, జిల్లా విద్య శాఖ అధికారి రాధా కిషన్, జిల్లా యువజన క్రీడల అధికారి నాగరాజు , డి డబ్ల్యూ ఓ . బ్రహ్మాజీ , మెప్మ పీడీ ఇందిరా. సూపర వైజర్స్, చైల్డ్ లైన్ కోర్డినేటర్లు, వివిధ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## పసిపాప 'గుండె' కు ఎమ్మెల్యే సాయం

● ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మేడిపల్లి సత్యం ● ప్రశంసలతో ముంచెత్తిన మండల ప్రజలు



**కొడిమ్యాల,ఫిబ్రవరి 22,(ప్రజాజ్యోతి):** ఇచ్చిన మాట ప్రకారం చిన్నారి గుండె ఆపరేషన్ కు ఆర్థిక సాయం అందించి నేనున్నానంటూ మానవత్వం చాటాడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన చిలివేరి నరేశ్ శరణ్య దంపతులకు నాలుగు నెలల పాప పుట్టుకతోనే గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం విదితమే. కొద్ది రోజుల క్రితం చిన్నారి ఆపరేషన్ నిమిత్తం ఆర్థిక సాయం ఇస్తానని మాట ఇచ్చిన నేపథ్యంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దంపతులు గురువారం స్వయంగా చిన్నారి ఇంటికి వెళ్లి పాప తల్లి తండ్రులకు ధైర్యం చెప్పి తన వంతుగా లక్ష రూపాయలు సహాయం అందించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ పూర్తయ్యే వరకు దగ్గరుండి చూసుకుంటానని హామీ ఇచ్చారు. దీంతో మండల ప్రజలు ఎమ్మెల్యే ను ప్రశంశలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో పీసిసి సెక్రటరీ గోగూరి మహిపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలివేరి నారాయణ గౌడ్, మాజీ డైరెక్టర్ గుడి మల్లికార్జున్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి యంపిటిసి సభ్యురాలు జమల్పూరి రాజేశ్వరి రాజేందర్, నాయకులు కొండూరి రాజు, కంచర్ల రవి, జితేందర్ రెడ్డి, పాశపు కిషన్ రెడ్డి, మారుపాక రాజు, మంద శ్రీను, సురేందర్ రెడ్డి, సాయి, రంజిత్, కళ్యాణ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ: జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి ), ఫిబ్రవరి 22:** తెలంగాణ పారా మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ కు సంబంధించిన నూతన సంవత్సర 2024 క్యాలెండర్ ను జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి మధుకర్ రెడ్డి తెలంగాణ పారా మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి దేవ్ సింగ్ కార్యదర్శి ప్రకాష్ రావు జయకర్ సువార్త డిపిఎమ్ఓ రాజేష్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ రాబోయే రోజులలో కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించడానికి కృషి చేయాలని సూచించారు

## శివంపేట మండల అభివృద్ధికి సహకరించాలి

– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్



**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకాంచి శ్రీనివాస్ గౌడ్,,,,, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ని శుక్రవారం మర్యాదపూర్వకంగా ఇంటికి ఆహ్వానించి తేనేటి విందు ఏర్పాటు చేశారు, అనంతరం శివంపేట మండల అభివృద్ధికి సహకారం అందించాలని రోహిత్ ని కోరారు, గతంలోనూ మైనంపల్లి హనుమంతరావు సహకారంతో మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జంగం విజయ వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మంతూరి రమేష్ గౌడ్, కొడకంచి రవీందర్ గౌడ్, శివ ప్రసాద్ గౌడ్, సాయి గౌడ్, సందీప్ గౌడ్, లింగం, తదితరులు పాల్గొన్నారు,

## అనారోగ్యానికి గురైన మెదక్ ప్రాంతానికి వైద్యం చేయడానికి వచ్చిన యువ ఎమ్మెల్యే డా మైనంపల్లి రోహిత్

– అభివృద్ధి అంటే గతంలో నాల్గు గోడల మధ్య చర్చ నేడు నల్గురి మధ్య చర్చ

– బహిరంగ వేలంతో ఆర్థికంగా మెదక్ ముందంజలో కానుంది

– మున్సిపల్ దుకాణాల వేలంతో అభివృద్ధికి శ్రీకారం

– పట్టణంలోని మూడు చౌరస్తాల సుందీరకరణ హర్షనీయం

– పదవుల కోసం పెదవులు మూసుకోని కోట్లు గడించిన గత పాలకులు

– నియోజక వర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే డా రోహిత్

– ఏడుపాయల్లో పక్కా షెడ్ ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

– ప్రజల ఆశీస్సులతో భవిష్యత్ లో 20 ఏండ్లు సేవకుడిగా సేవలందిస్తారు

– కాంగ్రెస్ నాయకులు, న్యాయవాధి జీవన్ రావ్



**మెదక్ ప్రజాజ్యోతి :** మెదక్ పట్టణంలోని బల్దియా పరిధిలోని పలు దుకాణాలను కనుసన్నల్లోనే కాకుండా నేడు నల్గురి మధ్యలో జరిగిన అభివృద్ధి కి శ్రీకారంగా బహిరంగ వేలం నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ నాయకులు, న్యాయవాది జీవన్ రావ్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ లు బట్టి సులోచన, గోదల జ్యోతి క్రిష్ణ, హరిత, మన్సూర్, గాడి రమేశ్, సలీం, అశోక్, రవి, దేవులా, పోచేందర్ లు పాల్గోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ లో ఈ ప్రాంతానికి ఇంకా ఇరవై ఏండ్లు సేవకుడిగా సేవలందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి అంటే గతంలో నాల్గు గోడల మధ్య చర్చించుకోని కోట్లు గడించారని ఆయన ఎద్దేవ చేశారు. నేడు అభివృద్ధి అంటే నల్గురి మధ్యలో బహిరంగంగా ఏం చేస్తారో చెప్పి చేస్తున్నారని ఆయన పేర్కోన్నారు. మున్సిపల్ దుకాణాల వేలంతో మెదక్ పట్టణ అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కోన్నారు. అలాగే పట్టణంలోని మూడు చౌరస్తాలను సందరీకరించడం హర్షనీయం అని ఆయన పేర్కోన్నారు. గతంలో పదవుల కోసం పెదవులు మూసుకోని పట్టణంలోని అభివృద్ధి ని చేయని దుస్థితి నెలకొందని ఆయన అన్నారు. నియోజక వర్గ అభివృద్ధికి నిరంతరంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారని తెలిపారు. అదే విధంగా ఏడుపాయల్లో పక్కా షెడ్ ల నిర్మాణానికి ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ శ్రీకారం చుట్టడం సంతోషకరం అని ఆయన తెలిపారు. ప్రజల ఆశీస్సులతో మెదక్ నియోజక వర్గ ప్రాంతానికి ఇరవై ఏండ్లు సేవకుడిగా సేవలందిస్తారని ఆయన అన్నారు. పేదింటి పెళ్ళిళ్ళకు పుస్తెమట్టెలు ఇచ్చి ఆశీర్వదిస్తారు. ఎంఎస్ఎస్ఓ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో మంచినీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో బోరు మోటారు వేయించి నీరు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారో ఆ మాటకు కట్టుబడి నేడు మంచినీటి సౌకర్యంను కల్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కు కృతజ్ఞతలు తెలిపారు. గతంలోని పాలకులు పెండ్లి పత్రికను అందజేస్తే ఎడమ చేతితోని తీసుకోని అవమానించేవారని ఆయన గుర్తుచేశారు. నేడు పెళ్ళి పత్రిక తీసుకోని మైనంపల్లి కుటుంభ సభ్యుల దగ్గరికి వెళ్తే పుస్తెమట్టెలను అందించి ఆశీర్వదిస్తున్నారని ఆయన అన్నారు.